# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 05 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 351 | పేజీలు 08 | వెల : 6/-


## రైతుల సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం

- ఆగష్టు 15 లోగా రూ.2 లక్షల రుణమాఫీ
- ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులు వారధులు
- ప్రజల సంక్షేమం కోసమే పదవులు
- ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా గోదావరి నీళ్లు
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

గత ఐదు సంవత్సరాలలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రజాప్రతినిలో జిల్లా అభివృద్ధి లో భాగస్వాములయ్యారని రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం నాడు యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయారు. ముందుగా ఆయన కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి, తెలంగాణ పోరాట తొలి అమరుడు మిగతా 8లో..

## హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను
# పునరుద్ధరించాలి

- బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి
- వేలం జాబితా నుంచి తొలగించాలి
- తెలంగాణకు 25 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములు కేటాయించండి
- విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి
- ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి




**న్యూఢిల్లీ :** సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గుబ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడిక్కడ ప్రధానమంత్రి నివాసంలో సీఎం సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానితో చర్చించారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానితో చర్చించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్టు ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని మిగతా 8లో..

## ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి..

- ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి..
- కారు దిగిన దండే విఠల్, భానుప్రసాద్, దయానంద్, ప్రభాకర్‌రావు, మల్లేశం, సారయ్య
- ఒంటిగంట తర్వాత పార్టీ మారిన నేతలు
- బీఆర్ఎస్‌కు మరో భారీ షాక్
- మండలిలో 12కు చేరిన కాంగ్రెస్ బలం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా 'కారు' దిగిపోతున్నారు. హస్తం గూటికి చేరుతున్నారు. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. దండే విఠల్, భానుప్రసాద్, బుగ్గారపు దయానంద్, ప్రభాకర్‌రావు, ఎగ్గే మల్లేశం, బస్వరాజు సారయ్యలు అధికార పార్టీలో చేరారు. వీరంతా గురువారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఆయన ఢిల్లీ నుంచి రావాల్సిన విమానం ఆలస్యమైంది. అర్ధరాత్రి దాటింది. అప్పటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు రేవంత్ నివాసంలోనే ఉన్నారు. ఢిల్లీ నుంచి రాగానే ఆయనతో భేటీ అయ్యారు. ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల చేరికతో శాసనమండలిలో కాంగ్రెస్ బలం 12కు చేరింది. మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. అందులో భాగంగానే బీఆర్ఎస్ సభ్యులను ఆకర్షిస్తోంది. గతంలో రాజకీయ పునరేకీకరణ అంటూ కేసీఆర్ చూపిన బాటలోనే ఇప్పుడు రేవంత్ కూడా పయనిస్తున్నారు. తన ప్రభుత్వానికి ఢోకా లేకుండా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టారు. శాసనమండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా.. 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెసకు ప్రస్తుతం ఆరుగురు సభ్యులున్నారు. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఇద్దరు సభ్యులు కూడా అధికార కాంగ్రెస్ తరఫునే ఉంటారు. మొత్తం 8 మంది అవుతారు. తాజాగా ఆరుగురు చేరడంతో కాంగ్రెస్ బలం 14కు చేరుతుంది. అవసరమైనప్పుడు వామపక్ష టీచర్ ఎమ్మెల్సీ మద్దతు కూడా కాంగ్రెసకే ఉండే అవకాశం ఉంది. ఇక కాంగ్రెసకు మరో ఐదారు సీట్లు ఉంటే మెజారిటీ దక్కుతుంది. బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు. వీరు బీఆర్ఎసతో కలిసి పనిచేసే అవకాశం లేదు. అప్పుడు కీలక బిల్లుల విషయంలో రేవంత్ సర్కారుకు ఊరట లభిస్తుంది.

# ఉప్పొంగిన విజయ గర్వం

### విశ్వవిజేత రోహిత్‌సేనకు అఖండ స్వాగతం
### అభిమాన సంద్రంలా మెరైన్ డ్రైవ్
### రూ.125 కోట్ల నజరానా

**ముంబయి :** భారత్ చివరగా 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించింది. ఆ తర్వాత టీమ్ ఇండియా ఐసీసీ టైటిల్ వేటలో ఎన్నోసార్లు చేరువగా వచ్చినా విజయవంతం కాలేదు. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయంతో భారత అభిమానుల ఐసీసీ టైటిల్ దాహం తీర్చింది రోహిత్‌సేన. చారిత్రక విజయం సాధించిన రోహిత్ సేనకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రూ.125 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. ముంబయి వాంఖడే స్టేడియంలో గురువారం జరిగిన విజయోత్సవ సభలో బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షాలు రూ.125 కోట్ల చెక్‌ను భారత క్రికెటర్లను అందజేశారు. భారత క్రికెట్ చరిత్రలో ఇది అత్యధిక నగదు బహుమతి కావటం విశేషం.

### ప్రధాని మోడితో భేటీ

తుఫాన్ కారణంగా బార్బడోస్‌లోనే ఉండిపోయిన టీమ్ ఇండియా.. ఎట్టకేలకు గురువారం స్వదేశం చేరుకుంది. భారత క్రికెట్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో భారత క్రికెటర్లు, సహాయక సిబ్బంది, కుటుం సభ్యులు సహా భారత క్రీడా పాత్రికేయులు సైతం గురువారం స్వదేశానికి వచ్చారు. భారత్‌కు వచ్చీ రాగానే రోహిత్ సేన ప్రధాన మంత్రి నరెంద్ర మోడీతో సమావేశం అయ్యింది. జట్టు సభ్యులతో పాటు బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు రోజర్ బిన్నీ, జై షాలు ప్రధానితో సమావేశంలో పాల్గొన్నారు. జట్టులోని అందరితో మాట్లాడిన మోడీ.. చీఫ్ కోచ్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మలతో కలిసి ఐసీసీ టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను అందుకున్నాడు. ప్రపంచకప్ విజయం సాధించిన టీమ్ ఇండియాకు మోడీ శుభాకాంక్షలు తెలిపారు.

### జనసంద్రమైన మెరైన్ డ్రైవ్



భారత క్రికెట్ జట్టుకు ముంబయి అఖండ స్వాగతం పలికింది. రోహిత్ సేన ఓపెన్ బస్ పరేడ్‌తో వాంఖడేకు చేరుకోవటంతో.. అభిమానులు ముందుగానే మెరైన్ డ్రైవ్‌ను ముంచెత్తారు. విమానాశ్రయం నుంచి వాంఖడే స్టేడియం రోడ్లు పూర్తిగా జనసంద్రం అయ్యాయి. వాంఖడే స్టేడియంలో విజయోత్సవ ర్యాలీ ఉండటంతో అభిమానులతో స్టేడియం సైతం మిగతా 8లో..

# ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పే శిరోధార్యం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. విద్యుత్ సాగునీరు తాగునీరు వ్యవసాయం తదితర రంగాల్లో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే మున్నెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కెసిఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే నినాదంతో దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని బిఆర్ఎస్‌తో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారని తెలిపారు. తెలంగాణ ప్రజల నిర్ణయం దేశ రైతాంగాన్ని నిరుత్సాహ పరిచిందని పేర్కొన్నారు. ప్రతిరోజూ మాదిరిగా గురువారం నాడు కూడా తమ అభిమాన నేత కెసిఆర్‌ను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ నర్సాపూర్ ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుండి తనను కలిసేందుకు వచ్చిన వారితో కెసిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కెసిఆర్ ప్రసంగించారు.

### ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయం



ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని కెసిఆర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు అని ప్రతిపక్ష పాత్ర కూడా శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. మనకు ప్రజా తీర్పే శిరోధార్యం అని, వారు ఎటువంటి పాత్రను అప్పగిస్తే దానిని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారం కోల్పోయామని బాధపడడం సరైన రాజకీయ నాయకుని లక్షణం కాదని, ప్రజాసంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం అని పేర్కొన్నారు. ప్రజల్లో కలిసివుంటూ వారి సమస్యల మీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలని కెసిఆర్ పునరుద్ఘటించారు. రాబోయేది బిఆర్ ఎస్ ప్రభుత్వమేనని, తెలంగాణ సంపూర్ణ అబి వృద్ధి సాధించడమే బిఆర్ఎస్ అంతిమలక్ష్యమని స్పష్టం చేశారు. కార్యకర్తలు ఏమాత్రం అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. గెలుపోటములకు అతీతంగా నిరంతర కృషి కొనసాగించడమే మన కర్తవ్యమని కార్యకర్తలకు అధినేత పిలుపునిచ్చారు. మన ప్రభుత్వాన్ని పోగొట్టుకుని ఊర్లల్ల బాధపడుతున్నారు సార్ అంటూ- ఈ సందర్భంగా కెసిఆర్‌తో కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి కెసిఆర్ ముఖమంత్రి కావాలని. జై కెసిఆర్..జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ అన్నగారి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
05-07-2024




## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మీదట గోడౌన్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు

## చలో హైదరాబాద్( టి.వి.వి.పి.)కు తరలివెళ్లిన హాస్పిటల్ కార్మికులు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ హాస్పిటల్ నుండి తమ సమస్యల పరిష్కారం కొరకు చలో హైదరాబాద్ పిలుపుమేరకు హైదరాబాదులోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయం ముందు ధర్నాకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ పేషెంట్ కేర్,సెక్యూరిటీ,శానిటేషన్ కార్మికులకు కనీస వేతనంఅమలు చేయాలని, రెండు నెలల బకాయి వేతనాలు కాంట్రాక్టర్ చెల్లించాలని,ఈఎస్ఐ,గుర్తింపు కార్డులు కార్మికులకు అందజేయాలని ఆయన తెలిపారు. మహిళా కార్మికులకు వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు అమలు చేయాలని,ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, జైలు సింగ్,సురేఖ, రజియా బేగం, కాశీరాం, గంగారాం, రాజు, సంగీత, పోశవ్వ పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు జోహార్లు అర్పించిన రోటరీ క్లబ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించని రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో స్థానిక కోటగల్లిలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బీరెల్లి విజయరావు,కార్యదర్శి గంగారెడ్డి, సభ్యులు రాజ్ కుమార్ సుబేదార్,జ్ఞాన ప్రకాష్,చిలక ప్రకాష్,తులసి దాస్ పటేల్,బాబురావు పాల్గొన్నారు.

## పదవివున్నా,లేకున్నా ప్రజలతోనే ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో ఎంపీటీసీ1 వెంకటేశ్వర్ రావు ను, కో ఆప్షన్ మెంబర్ కోక హైమద్ ను,5 సంత్సరాల పదవికాలం ముగియడముతో, వీరిని మాక్లూర్ విడిసి,మాక్లూర్ గ్రామప్రజలు, శాలువాలతో, పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, పదవిఉన్నాలేకున్నా ప్రజలతోనే యుంటానని, ప్రజలకు,నాపరిధిలోని పనులను చేసి, సేవచేసి, గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డాని అన్నారు. ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలకు ధన్యా దాలు తెలిపారు. కో ఆప్షన్ మెంబర్ కోక హైమద్ మాట్లాడుతూ,ప్రజలు 10 సంవత్సరాలు, నన్ను ప్రేమతో ఆదరించారని, 5 సవత్సరాలు ఎంపీటీసీ గా,5 సంవత్సరాలు కో ఆప్షన్ మెంబర్ గా ఆదరించారని,విరికి ఎప్పుడు ఋణపడి యుంటానని అన్నారు. కార్యక్రమములో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్,మాక్లూర్ గ్రామ వీడీసి అధ్యక్షులు నరేందర్, మెంబర్లు ప్రసాద్, నరేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజేందర్ (రాజు),వీడిసి మాజీ అధ్యక్షులు పాట్నం పెద్ద సాయిలు, దర్గల సాయిలు, గ్రామ పెద్దలు కాచర్ల లక్ష్మి నారాయణ, హలీం. జాఫర్, రామాగౌడ్, సలీమ్,వడ్ల భూమన్న, నీరడి లక్ష్మన్, జంగంస్వామి, యువకులు సందీప్ యాదవ్, జైల్ సింగ్,సూరీనిడ అనీల్,రవి గౌడ్,ఆరిఫ్, రషీద్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జులై 14న బాన్సువాడలో ఆషాడ మాస బోనాల మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో గల శ్రీ కనక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో జులై 19 ఆదివారం నాడు ఆషాడ మాస బోనాల మహోత్సవ కార్యక్రమం చేపట్టనున్నట్లు బాన్సువాడ గ్రామ పెద్దలు గురువారం సొసైటీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసం రెండవ ఆదివారం శ్రీ కనక దుర్గాదేవి బోనాల మహోత్సవం నిర్వహించడం 2019 నుండి ప్రారంభమైంది.శ్రీ కనకదుర్గా దేవి పూజా మందిరం వార్షికోత్సవం,ఆషాడ మాస బోనాల పండుగ మహోత్సవాన్ని జులై 14 ఆదివారం నాడు నిర్వహించనున్నారు. బాన్సువాడ గ్రామంలోని కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు యువకులు మహిళలు సబ్బండ వర్ణాల ప్రజలందరూ సహకరించి సకాలంలో పెద్ద ఎత్తున హాజరై బాన్సువాడ ఆషాడ మాస బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.జులై 14 ఆదివారం ఉదయం 11 గంటలకు పాత బాన్సువాడ చావిడి నుండి బోనాల మహోత్సవం ఊరేగింపు ప్రారంభమై,చమాను స్కూల్ మీదుగా, సంగమేశ్వర్ చౌరస్తా మీదుగా,సంగమేశ్వర్ కాలనీ శ్రీ కనకదుర్గ దేవి ఆలయానికి చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.మాజీ స్పీకర్,మాజీ మంత్రి,బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డిలు ముఖ్య అతిథులు హాజరై మార్గదర్శకం



చేయనున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ గ్రామ పెద్దలు మాసాని శ్రీనివాస్ రెడ్డి, ఏ రువాలా కృష్ణారెడ్డి, డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, సూర్యకాంతరావు,నర్సుగౌండ, గుడాల నగేష్,జలపతి రెడ్డి,మట్ట సాయిలు యాదవ్, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్, శ్రీ కనక దుర్గా దేవి ఆలయం కార్యనిర్వహక అధ్యక్షుడు అంబిలి పూర్ రాజు,కార్యదర్శి గూడ శ్రీనివాస(వాసు)తోపాటు ప్రతినిధులు మంద గొల్ల భాగయ్య,పుట్టి సాయిలు,నరేష్ రెడ్డి

## దొడ్డి కొమురయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరిపోసింది

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దొడ్డి కొమరయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొట్ట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం,నిజాం నవాబుకు అండగా ఉండి నిజాం నవాబుకు,దొరలకు,భూస్వాములకు,అండగా నిలబడుతూ పేద ప్రజలను,రైతాంగాన్ని భూస్వాముల వద్ద వెట్టి చాకిరి చేయిస్తూ, నిర్బంధాన్ని ప్రయోగించడంతోపాటు పేద ప్రజల మాన,ధన ప్రాణాలను వారి జీవితాలతో ఆడుకుంటున్న సందర్భంలో వాటిని తట్టుకోలేక ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి పెరిగి ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాటం ప్రారంభమైందన్నారు.ఆ పోరాటంలో అగ్రభాగాన ఉండి ప్రజలను సమీకరించి ప్రదర్శన నిర్వహిస్తున్న సందర్భంలో ఈ తిరుగుబాటును అణచివేసేందుకు ప్రదర్శన పై కాల్పులు




జరపటం మూలంగా అందులో అగ్రభాగాన ఉన్న దొడ్డి కొమరయ్య ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు.ఆయన స్ఫూర్తిగా రైతాంగ సాయుధ పోరాటం మరింత ఊపందుకొని వేలాది గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేయటంతో పాటు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచటం జరిగిందని ఆయన అన్నారు. ఆయన పోరాటస్ఫూర్తితో నేటికీ కమ్యూనిస్టులు దున్నేవాడికే భూమి కావాలని భూ పోరాటాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నాయకులు మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాం

### అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దామని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు.అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోటగల్లి ఎన్ ఆర్ భవన్ లో వర్ధంతి సభ జరిగింది.ముందుగా భూమి, భుక్తి, విముక్తి కై అమరుడైన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్యకు ముందుగా నివాళులు అర్పించారు.అనంతరం భూమయ్య మాట్లాడుతూ ఆనాడు నైజాం నవాబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు పేదలకు భూ ములు దక్కాలని జరిగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య అమరుడైనాడన్నారు.పోరాటంతో పేదలకు 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేయడం జరిగిందని,అలాగే 3000 గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీల జెండాలు వెలిసి గ్రామాల్లో కమ్యూనిస్టుల పరిపాలన కొనసాగిందన్నారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వము భూసంస్కరణ చట్టం 1975లో తీసుకువచ్చారని,భూస్వాముల భూములను తామే స్వయాన పంచుతామని మీరు ఎలాంటి పోరాటాలు నిర్వహించవద్దని ప్రజలను నమ్మించారన్నారు.ప్రజా నాయకులను యువతి యువకులని తేడా లేకుండా 4వేల ప్రజలను చంపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిది అని భూమయ్య ఆరోపించారు.నాటికి నేటికి పాలకవర్గ పార్టీలో ఎలాంటి తేడాలు లేవని, పాలకవర్గ పార్టీలు పేద ప్రజల పక్షాన ఆలోచించకుండా వారి బాగోగులు చూడకుండా కార్పొరేట్ వ్యక్తులు ఆదాని అంబానీలకు ఈ దేశ సంపదను దార దత్తం చేస్తున్నారన్నారు. దేశంలో ఉన్న పరిశ్రమలను ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలను నిర్వహించాల్సిన బాధ్యత మన మీద ఉందని భూమయ్య పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభకు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి అధ్యక్షత వహించగా తడకల కృష్ణ గౌడ్, అగ్గు చిన్నయ్య జెపి గంగాధర్, మురళి, సుప్రియ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘాల దేశవ్యాప్త బంద్ విజయవంతం





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ఐక్య విద్యార్థి సంఘాలుగా బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతు నీట్ ప్రశ్న పత్రాల అవకతవకలపై నెల రోజులపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేయడం విడ్డూరమని అన్నారు. నీట్, నెట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో పెద్ద మాఫియా దాగి ఉందని, కేంద్ర ప్రభుత్వం దోషులను తప్పించడం కోసమే దున్నపోతు మీద వర్షం కురిసినట్టు పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు. పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, నీట్, ఎన్ టి ఏ లను రద్దుచేసి పరీక్షలను రీ కండక్ట్ చేయాలని, దోషులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసి 24 లక్షల మంది విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం ను హెచ్చరించారు.విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం ఒద్ అనంతరం నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమైన చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు అశ్రుద్దిన్ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మహేష్, సందీప్, కుషాల్, మైపాల్, సునీల్, నజీర్, నిఖిల్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూర్ నగరం కోట గల్లీలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త పూలమాలయ సి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలకు అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ధన్పాల్ మాట్లాడుతు భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రతేక అధ్యాయం అని, అగ్గి పిడుగు, మన్నెం వీరుడు, తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీర కిషోరం మన అల్లూరి సీతారామరాజు అని, భారత మాత దాస్య శృంకాలను తెంచడానికి సాగిన సమరంలో తన ప్రాణాలను త్యాగం చేసి మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదురించిన వీరుడు మన అల్లూరి అని కొనియాడారు. ఆ మహావీరుడు గిరిజన జాతిని ఏకం చేసి అణగారిన గిరిజన జాతిలో విప్లవ చైతన్యాన్ని రగిలించి గేరిల్లా యుద్ధ నైపుణ్యాలను నేర్పించి బ్రిటిష్ సామ్రాజన్ని గడ గడలడించిన వీరుడని, ఆ మహావీరుడు గిరిజన జాతికే కాదు యావత్తు భారత దేశానికే ఆదర్శప్రాయం అని ఆయన చెప్పారు. అటువంటి మహనీయున్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదురించే విధంగా, అవసరమైతే భారత దేశం (భారత మాత ) కోసం ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడాలని అన్నారు. [illegible] ప్రభుత్వం నరేద్రమోదీ అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి రోజు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో విగ్రహం కమిటీ అధ్యక్షుడు అడ్వాకేట్ సుదర్శన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, శక్తి కేంద్ర ఇంచార్జి పల్నాటి కార్తీక్, హరీష్ రెడ్డి, ఆనంద్, పవన్ ముందడ, కృష్ణ, హరీష్, మురళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-07-2024


# కార్మికులను మనోవేదనకు గురి చేస్తున్న సింగరేణి యాజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి యాజమాన్యం గతంలో ఎన్నడు లేని విధంగా ఎల్లో కార్డు, రెడ్ కార్డు విధానం ప్రవేశపెట్టి, కార్మికులు భయపెట్టి మనోవేదన గురిచేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు ఆరోపించారు.యాజమాన్యం నూతనంగా ప్రవేశపెట్టిన ఎల్లో,రెడ్ కార్డుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని యూనియన్ గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ ఆధ్వర్యంలో గురువారం ఏరియాలోని కేకే 5 గనిపై ధర్నా నిర్వహించి, అనంతరం గని మేనేజర్ అల్లావుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుదర్శన్, శ్రీనివాస్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,యాజమాన్యం కార్మికులకు సంబంధించిన ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు గుర్తింపు సంఘాన్ని పిలిచి, వారితో చర్చించి, అభిప్రాయం తీసుకున్న తర్వాతనే ఏదైనా ఉత్తర్వులు జారీ చేసే వారిని, ఇటీవల యాజమాన్యం తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ, కార్మికులకు నష్టం చేసే ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు. ఎల్లో, రెడ్ కార్డ్ విధానంలో ఒక కార్మికునికి పని విధానంలో తప్పుకు ఎల్లో కార్డు మూడుసార్లు ఇచ్చి, తర్వాత రెడ్ కార్డు ఇచ్చి, చార్జ్ షీట్, సస్పెండ్ ఇచ్చి, కార్మికులను భయపెట్టాలి చూస్తుందన్నారు. ఈ సందేశాన్ని కార్మికుని పర్సనల్ రికార్డులో నమోదైన ఫోన్ నెంబర్ కు మెసేజ్ పంపిస్తారని, ఈ మెసేజ్ వల్ల కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులతో భయాందోళనలకు గురైయ్యే అవకాశ ముందని, యాజమాన్యం వెంటనే ఎల్లో, రెడ్ కార్డ్ విధానాలను రద్దు చేయాలన్నారు.సింగరేణికే నామినేషన్ పద్ధతిలో బొగ్గు క్షేత్రాలను అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మిక సంఘాలు శుక్రవారం నుండి చేపట్టే ఆందోళన కార్య క్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని,విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గోవిందుల రమేష్, ప్రేమ్ లాల్, విక్రమ్ సింగ్,సిహెచ్ కుమార స్వామి,అలుగుల రవి,విద్యానంద్ బండారి తిరుపతి, దేవసాని సాంబయ్య,కాసం సమ్మయ్య, సట్ట కొండయ్య, మేకల సంతోష్, సాంబ శ్రీకాంత్, బానోత్ నాగేశ్వర్ నాయక్, భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

## ధరణి ధరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం తగదు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ధరణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా యుద్ధప్రాతిపదికన పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు.ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి,ధరణి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారం తీరుపై స్థానిక రెవెన్యూ అధికారులతో సమీక్ష జరిపారు. ఆర్మూర్ మండలం పరిధిలో ఆయా మాడ్యూల్స్ లో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. ఒకింత ఎక్కువ సంఖ్యలో ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని గత నెల రోజులుగా సూచిస్తున్నప్పటికీ, వాటి పరిష్కారం విషయంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదని అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రికార్డుల ఆధారంగా దరఖాస్తులను వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి పెండింగ్ దరఖాస్తులన్నింటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు బృందాలను నియమించుకుని క్షేత్రస్థాయి విచారణ జరపాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## నేడు దేశవ్యాప్త

## ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

### ఏఐఎస్‌బి టిఎస్‌పి జిల్లాల అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, మావురం శ్రీకాంత్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా దేశవ్యాప్త వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నెట్ నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా పరిధిలో గల అన్ని మండలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల బందును విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యాభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.ముందస్తు అరెస్ట్.గురువారం వామ పక్షల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ సందర్భంలో ముందస్తు గా ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ ను అరెస్టు చేయడం జరిగింది. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేయడం జరిగింది.


## ప్రొఫెసర్ కోదండరాం కలిసిన బాన్సువాడ మలిదశ ఉద్యమకారుల పోరం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

హైదరాబాద్ లో ప్రొఫెసర్ కోదండరాంని వారి నివాసంలో బాన్సువాడ మండల మాలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ అద్వర్యంలో గురువారంమర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఉద్యమ కారులకు సంబంధించిన వారి ఎఫ్ ఐ ఆర్ కాఫీలను అందించి, మలి దశ ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించగలరని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ గుప్తా,కార్యదర్శి ఎర్రవట్టి సాయి బాబా. బాన్సువాడ మండల కార్యదర్శి గంజివర్ చందు.మండల ఉపాధ్యక్షుడు కొర్రి భీమా నాయక్ .గైని గంగారాం.కోశాధికారి ఎంఏ ఖాదర్.దండు విజయ్. రాజు.కొలుర్ సాయిలు, పాల్గొన్నారు.

## దేశాయిపేట్ ఎంపీటీసీ రమణను సన్మానించిన గ్రామస్తులు, యువకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయిపేట్ గ్రామ ఎంపీటీసీ రమణ పదవి విరమణ సందర్భంగా ఊరు పెద్ద వాళ్ళందరూ కలిసి ఆయన కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణ్,అలాగే మాజీ సర్పంచ్,పిఎసిఎస్ డైరెక్టర్, అవుసుల నారాయణ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ డాక్టర్ ,పెద్దలు పట్కరి విట్టల్ , బీరప్ప ,రత్నాకర్, షాదుల్లా, వడ్ల నారాయణ, కృష్ణమూర్తి, శ్రీధర్ రాజ్ సక్సేన, పార్టీ అధ్యక్షులు కటికే సాహెబ్, జంగం గంగాధర్ ,రాధాకృష్ణ, పి.బి.ఆర్ యువ సైన్యం సభ్యుడు అవుసుల అరుణ్ కుమార్, మిట్టు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించిన బిజెపి మహిళా నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా శాఖ పిలుపుమేరకు ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండె వీణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నెలకు 2500 మహాలక్ష్మి పథకం కింద ఇస్తానని మోసం చేసిందని వెంటనే ప్రతి మహిళకు నెలకు 2500/- అందించాలని కోరుతూ... మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి రోజుకో కొత్త కథ చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారు..మహిళలకు ప్రతి నెల ఇస్తాం అన్న 2500/- రూపాయలు ఇంతవరకు మొదలు కాలేదు.. కొత్తగా పెళ్లి చేసుకునే వారికి ఒక లక్ష రూపాయలు మరియు తులం బంగారం, డిగ్రీ చదివే విద్యార్థులకు స్కూటీ వంటివి ఈ రోజు కి అమలు కాకపోవడాన్ని తెలంగాణా బీజేపీ మహిళా మోర్చ తీవ్రంగా పరిగణిస్తుంది.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి. చేయని పక్షాన మహిళా మోర్చా ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారు, బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పి ఉమా దేవి గారు , ప్రధాన కార్యదర్శి అయితారం సంగీత, రామాయంపేట మండల అధ్యక్షురాలు లావణ్య, దివ్య, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డీ కొమురయ్య వర్ధంతి వేడుకలు





### తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

### జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

గురువారం బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, విముక్తి పోరాడిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేనని ఆయన పేర్కొన్నారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడని, వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోశారని వారి ఆశయాలను నేటి తరానికి స్పూర్తిదాయకమని అన్నారు.బీసీ సంక్షేమ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# హాకీ ఇండియా సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్‌కు జిల్లా క్రీడాకారు









### ఉమెన్ జట్టులో అక్షయ, శ్రీజ, రాజశ్రీ మెన్ జట్టులో నితిన్, మనోజ్

### అభినందించి హర్షం వ్యక్తం చేసిన జిల్లా హాకీ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

హాకీ ఇండియా సౌత్ జోన్ జూనియర్ మెన్ అండ్ ఉమెన్ హాకీ ఛాంపియన్షిప్ కు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. గత నెల 23న హైదరాబాద్ లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరిగిన రెండవ హాకీ ఇండియా జూనియర్ మెన్ అండ్ ఉమెన్ సౌత్ జోన్ హాకీ నేషనల్ సెలక్షన్స్ కు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో ముగ్గురు ఉమెన్ జట్టులో అక్షయ, శ్రీజ, రాజశ్రీ, ఇద్దరు మెన్ జట్టులో నితిన్, మనోజ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన వారిలో ఉన్నారు. ఎంపికైన క్రీడాకారులు కడప జిల్లాలో ఈనెల 10 నుంచి 17 వరకు జరిగే జాతీయస్థాయి హాకీ ఛాంపియన్షిప్ లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి అభినందిస్తూ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిజామాబాద్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీరిని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి పింజ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ టీ. విద్య సాగర్ రెడ్డి, రిటైర్డు హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజు, సంయుక్త కార్యదర్శులు ఎం. డి. జావిద్, ఎం. డి. ఆరిఫ్, చిన్నయ్య, ఈసీ మెంబర్స్, సీనియర్ హాకీ క్రీడాకారులు నాగేష్, సంతోష్ ఠాకూర్, సుధీర్, కత్తి శీను, నవనీత్, జిమ్మి రవి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
05-07-2024



## సమాజ సేవలో కాచాపూర్ యువకులు






### అత్యవసరంగా రక్తదానం చేసిన భరత్, శివ

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**

నేటి సమాజంలో అందరూ బిజీగానే ఉంటారు. ఎవరు ఖాళీగా లేరు. కానీ మనకు ఎదుటి వాళ్ళకి సహాయం చేసే అవకాశం వచ్చినప్పుడు ఎంత బిజీగా ఉన్నా మన సమయాన్ని వారి కోసం కేటాయించాలి. అప్పుడే మన జీవితానికి సార్ధకత ఉంటుంది. అని గట్టి నమ్మే వ్యక్తులు కాచాపూర్ యువకులు. గురువారం అత్యవసరంగా కామారెడ్డి లోని ప్రైవేట్ ఆస్పత్రిలో రక్తహీనత చికిత్స పొందుతున్న మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ముందుకు వచ్చి కాచాపూర్ యువకులు గెల్లు భరత్, శివ హుటాహుటిన వచ్చి రక్తదానం చేశారు. వారికి కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బొనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ వారిని అభినందించారు

## బాన్సువాడ జెడ్పిటిసి, తాడుకోల్ గ్రామ ఎంపీటీసీని సన్మానించిన గ్రామస్తులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

బాన్సువాడ గ్రామీణ మండలం తాడ్కోల్ గ్రామంలో బాన్సువాడ మండల జెడ్పిటిసి పోతుల బొగడ పద్మ గోపాల్ రెడ్డిని, తాడుకోల్ గ్రామ ఎంపీటీసీ ఇంద్ర రాజులు 5 సంవత్సరాలు పదవి కాలం పూర్తయిన సందర్భంగా.వా రిని గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్,ఈవో ప్రశాంతి, తాడ్కోల్ గ్రామ ప్రజలు, నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూషణ్ రెడ్డి ,బుడ్మి పిఏసిఎస్ చైర్మన్ గంగుల గంగారాం,వైస్ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, బుడ్మి కో ఆప్షన్ మెంబెర్ కమ్ముర్ను, వెంకట్ రాములు,మాజీ ఎంపీపీ పద్మాకర్ రావు దేశాయ్, రాజిరెడ్డి, పెద్దాపురం వెంకట్ రెడ్డి, పెద్దాపురం విట్టల్ రెడ్డి, పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, బొప్పిడి మోహన్ రెడ్డి, మ్యాక రాంరెడ్డి, ఒడ్డి పల్లి గంగారెడ్డి ఏఎంసి డైరెక్టర్ లక్ష్మా గౌడ్, ఎల్లారం గంగారెడ్డి, పట్లోళ్ల మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ సాయిలు, జనార్దన్ గౌడ్, భైరవైన గోపి, అల్లి జగన్, అందే రమేష్, సహకార సంఘం డైరెక్టర్లు,గ్రామ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు. సహకరించిన నాయకులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపిన జడ్పిటిసి పోతుల మొగుడా పద్మ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..నాకు టికెట్ ఇచ్చిన మాజీ స్పీకర్ పెద్దలు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి, మండల అధికారులకు, మండల నాయకులకు, వివిధ 25 గ్రామపంచాయతీల మాజీ సర్పంచులకు, అన్ని గ్రామాల ఎంపీటీసీలకు పత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

**చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త**



నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పలు విద్యార్థి సంఘాలు బంధువు పిలుపునిచ్చాయి అందులో భాగంగా గురువారం చంద్రుగొండ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను, కళాశాలలను , ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వసీం పాషా మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పరీక్ష పేపర్ ను అమ్ముకున్న ఘటనపై మౌనంగా ఉండడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ పాటించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను మూసి వేయించడం జరిగిందన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ పరీక్షను రద్దుచేసి పేపర్ లీకేజీకి కారుకులైన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు నౌమన్, జస్వంత్, దిల్షాద్, ఇమ్రాన్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పించిన మేయర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

స్వతంత్ర సమర యోదుడు,మాన్యం వీరులు అల్లూరి సీతారామ రాజు జయంతి సందరంగా నిజామాబాద్ నగరంలోని కోటగల్లిలోని విగ్రహానికి నగర మేయర్ దండు నీతూ కిరణ్ పూలమాలా వేసి నీవాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఆంగ్లేయులకు వ్యతిరేఖంగా ప్రజలకు విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసారని,నేటి యువత ఆయనను స్పూర్తిగా తీసుకుని సమాజాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి మత్తు ప్రదర్థలపై పోరాటం చేయలని అన్నారు.ఈ కార్యక్రమంలో కర్పోరేటర్ ధర్మపురి, సుదర్శన్,రాజేశ్వర్,కృష్ణ పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాను హరితవనంగా మార్చాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో నిర్వహించనున్న వన మహోత్సవం, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో వంద శాతం లక్ష్యాలను పూర్తి చేయుటకు శాఖల వారీగా ప్రణాళికలు రూపొందించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని, ప్లాంటేషన్ పూర్తయిన తర్వాత నాటిన మొక్కల పూర్తి వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు, వర్షాలు అధికంగా కురుస్తున్నందున డిమాండ్ కనుగుణంగా మొక్కలను నాటి జిల్లాను హరితవనం మార్చలన్నారు,వనమహోత్సవం ద్వారా వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు అటవీశాఖ అధికారులు నిత్యం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ పని చేయాలని ఆదేశించారు,జిల్లాలో అన్ని శాఖలు, మున్సిపల్ పరిధిలో కలిపి 46 లక్షల, 75 వేల వన మహోత్సవం లక్ష్యం ఉందన్నారు,ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు లేనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డిఎఫ్ఓ, బత్తుల విశాల్, అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు,

## పదవి విరమణ సందర్భంగా ఎంపిపి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డికి సన్మానం

### వెంకంభావి తండా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు జర్పుల వినోద్




**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, పదవి విరమణ కార్యక్రమన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంబావి తండా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జర్పుల వినోద్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ఫ్రేమ్ చందర్ రెడ్డి ని సన్మానించి వారి సేవలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశానన్నారు.తనకు సాకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపి పదవులు ఉన్న లేకున్నా ప్రజల్లో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ రెడ్డి,మెగావత్ రాజు,కరెంటు కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకి ఆహ్వాన పత్రిక



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, మాదిగఆదేశాల మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గారిని జులై 7న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరగబోవు దండోరా రజత్తోత్సవ మహోత్సవానికి దండోరా ఉద్యమం తరపున ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, రాష్ట్ర కార్యదర్శి పరితల రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య, రాష్ట్ర దంతాల వెంకటయ్య, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వంగాల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడే పురి ఉపేందర్ , జిల్లా కార్యదర్శిపోతరాజు వెంకన్న, జిల్లా యువజన నాయకులు నాగరాజు, మల్లన్న మహిళా నాయకురాలు,రమణ, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటిన తవక్కల్ విద్యార్థులు




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

గత సంవత్సరం జాతీయవ్యాప్తంగా నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో జాతీయస్థాయిలో తవక్కల్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి మొదటి ర్యాంకులు సాధించారు. వీరిలో రామకృష్ణాపూర్ తవక్కల్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని జే అంబికా, 4వ తరగతి విద్యార్థి కే సాత్విక్ వర్మ, మందమర్రి తవక్కల్ పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థి పి హర్షిత్, మంచిర్యాల తవక్కల్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి మలిహ అంజూమ్ లు కలరు. వీరికి హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు గోల్డ్ మెడల్, నగదు పురస్కారం తోపాటు దృవీకరణ పత్రం ప్రధానం చేశారు. వీరితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులను, రాష్ట్రస్థాయిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సైతం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముద్దమందారం సినిమా హీరో, ప్రముఖ మోటివేటర్ ప్రదీప్, సెమ్స్ ఒలంపియాడ్ కన్వీనర్ ఏఆర్సి రెడ్డి, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి, ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణిలో పనిచేసే ప్రతి ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని, సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో ఏరియాలోని అన్ని గనులలో 2023 సంవత్సరంలో కనీస వంద మాస్టర్లు చేయని, 2024 సంవత్సరంలో మే వరకు కనీసం 50 మాస్టర్లు సైతం చేయని గైర్హాజరు ఉద్యోగులకు,వారి కుటుంబ సభ్యులకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ,సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టమని, గతంలో మన తల్లిదండ్రులు ఉద్యోగం చేసే సమయంలో ఉన్న పరిస్థితులు సింగరేణిలో ప్రస్తుతం లేవని తెలిపారు. భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి,సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి,అధికారి పాటుపడాలని సూచించారు. సింగరేణి కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడా లేవని,ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని, ఇప్పటినుండి అయినా ఉద్యోగులు ప్రతినెలా 20 మాస్టర్లు చేయాలని తెలిపారు.నేటి కౌన్సిలింగ్ కు 380 మంది గైర్హాజరు ఉద్యోగులకు గాను 117 మంది గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓట్ జిఎం రాజేశ్వర్ రెడ్డి,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సింగరేణి ఏరియా సేవా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్,సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,శాంతిఖని గ్రూప్ ఏజెంట్ విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-07-2024


## షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో షాది ముబారక్ చెక్కులను గురువారం అందచేసిన మాజీమంత్రి వర్యులు,మాజీ స్పీకర్, బాన్సువాడ శాసన సభ్యులు పొచారం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ తాసిల్దార్ వరప్రసాద్ తో పాటు బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల రవీందర్,నార్ల ఉదయ్, తోపాటు షాది ముబారక్ లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు .

## జులై 7న హలో మాదిగ చలో రవీంద్రభారతి హైదరాబాద్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హలో మాదిగ ఛలో రవీంద్ర భారతి హైదరాబాద్ జూలై-7 నా సభను జయప్రదం చేయండి. ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య ఆధ్వరంలో దండోరా రజిత ఉత్సవాలు కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సభకు మాదిగ మాదిగ ఉపకులాలు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిలు, గంగాధర్, మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు విజయ్ మాదిగ, సీనియర్ నాయకులు భూమయ్య ,రవీందర్ మాదిగ, మారుతి సార్ మాదిగ, సాయిలు మాదిగ, సంజు మాదిగ, వీరేశం మాదిగ, మారుతి మాదిగ, తోపాటు తదితర స్థానిక, జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు, పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళను చేరదీసిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - చేవెళ్ల:



గర్భం దాల్చి మతి స్థిమితం లేకుండా తిరుగుతున్న 35 ఏండ్ల ఓ మహిళను చేవెళ్ల పోలీసులు, మహిళా,శిశు సంక్షేమ శాఖ వసనస్థలిపురం చేరదీశారు.గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ సమీపం రోడ్డులో తిరుగుతుందన్న సమాచారంతో పోలీసులు, అధికారులు గుర్తించి మహిళను సఖి వన్ స్టాప్ సెంటర్‌కు వ్యాన్‌లో తరలించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.ఎన్కేపల్లి గేట్ సమీపంలో గర్భం దాల్చి మతి స్థితిమితం లేకుండా ఓ మహిళ తిరుగుతందన్న సమాచారాన్ని ఏఎన్ఎం మమ్మాదేవి మహిళా,శిశు సంక్షేమ శాఖకు ఫోన్ ద్వారా సమాచారం అందించిందని,వ్యాన్ ద్వారా మహిళను సురక్షితంగా సఖి సెంటర్‌కు తరలించడం జరిగిందన్నారు. కమ్మెట ఐసీడీఎస్ సూపరవైజర్ జి.అనురాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామన్నారు.మహిళ కన్నడ భాష మట్లాడుతుందని,హైట్ 5.5,బ్లాక్ స్కిన్ కలర్ ఉందని తెలిపారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు భూమికోసం గుత్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన యోధుడు రెడ్డి కొమరయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చిట్కూరి భూపాల్, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామి, ఎర్రోళ్ల పోచయ్య, కొమురయ్య, లక్ష్మణ్, శ్రీశైలం, రెడ్డి బాబు, పోచయ్య, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగులకు, పిల్లలకు క్రీడా పోటీలు

### గెలుపొందిన విజేతలకు బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో లక్షే లక్ష్యం అనే ప్రోగ్రాంలో భాగంగా ఈ నిజామాబాద్-1 డిపోలో ఉద్యోగులకు, వారి పిల్లలకు ఆటల పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలు క్యాటగిరి -1 లో కండక్టర్ గా పనిచేస్తున్న నసీరుద్దీన్ కూతురు అన్ఫానాజ్ మొదటి బహుమతి గెలుచుకుంది. క్యాటగిరి-2 లో ఎడిసి భూషణం కూతురు పల్లవి మొదటి బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిప్యూటీ రిజర్వేషన్ మేనేజర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యకమములో డిపో మేనేజర్ ఆనంద్, ఏ ఎం టి సత్యనారాయణ, ఏఈ శ్రవణ్, స్టేషన్ మేనేజర్ శివ రాజవ్వ, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి



### లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం
### ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో
### జిఎం కార్యాలయం ముట్టడి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి

సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని లేనిపక్షంలో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేస్తామని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య స్పష్టం చేశారు. సింగరేణి ప్రైవేటికరుణకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య అధ్యక్షతన ఏరియా జిఎం కార్యాలయాన్ని ముట్టడిచ్చి, మహా ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ, వంద ఏళ్ళ చరిత్ర ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి, వేలాది కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, సింగరేణి ప్రాంత అభివృద్ధి వ్యతిరేక చర్యలపై పోరాటాలు చేస్తామని తెలిపారు. గడిచిన 10 సంవత్సరాలలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేక, అప్పుల తెలంగాణగా గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగ జీవితంతో ఆడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వంతో అంట కాగుతూ, ఎంఎండిఆర్-2015 చట్టానికి మద్దతు తెలిపి, సింగరేణి ప్రైవేటీకరణను ప్రోత్సహించారని ఆరోపించారు. పేదలను కొట్టి, పెద్దలకు సంపదను దోచి పెట్టాలన్న సిద్ధాంతంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. ఇదే నా వికసిత్ భారత్ ఇటువంటి స్వార్థపు రాజకీయ ప్రజల కోసం రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వందేళ్ల చరిత్ర, 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల సింగరేణి ఉనికే లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తే మరో తెలంగాణ ఉద్యమం తప్పదన్నారు. ఎంఎండిఆర్ చట్టంలోని 17(ఏ) క్లాసు ప్రకారం బొగ్గు క్షేత్రాలను ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని తెలిసి, సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను వేలం వెయ్యడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో అపారం అనుభవం ఉందని, కోలిండియా కు ధీటుగా ఉత్పత్తి సాధిస్తూ, వరుస లాభాలు గడిస్తుందని, సింగరేణి కార్మికులు కష్టపడి తత్వం గల వారిని, మంచి అధికారులు ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ వీటిని అన్నింటిని పరిధిలోకి తీసుకోకుండా పెట్టుబడి దారుల జేబులు నింపడే బిజెపి అంత్యోదయ నినాదం అని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బొగ్గు గనులను ప్రభుత్వ రంగ పరిశ్రమలుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని, ఇప్పుడున్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను వారి సన్నిహితులైన పెద్దపెద్ద పెట్టుబడుదారులకు అప్పచెబుతున్నారని ఆరోపించారు. సింగరేణి కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును, అదేవిధంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, సింగరేణి ప్రాంత మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి, అదేవిధంగా ప్రభుత్వ పేదల దృష్టికి తీసుకువెళ్లి, సింగరేణికే బొగ్గు గనులు ఇవ్వాలని కోరుతామని తెలిపారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులు సింగరేణికి కేటాయించిన యెడల పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కార్మికులు తప్పక గుణపాఠం చెబుతారన్నారు. ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జనక్ ప్రసాద్ నేతృత్వంలో ఎటువంటి పోరాటాల కైనా కార్మికులు, ఐఎన్టీయూసీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, కేంద్ర కమిటీ నాయకులు మిట్ట సూర్యనారాయణ, వెంకటస్వామి, ఏరియా కార్యదర్శులు బత్తుల వేణు, బిక్షపతి, నాయకులు కారుకూరి తిరుపతి, శంకర్రావు, కల్పనా, జాడీ లలిత, శనిగారపు రాములు, సిహెచ్ రమేష్, సాంబయ్య, సదయ్య, శివ, సుదర్శన్ రెడ్డి, దొడ్ల కిషోర్, హనుమండ్ల రాజేంద్రప్రసాద్, కలమండ స్వామి, కృష్ణమోహన్, కన్నయ్య ఇదునూరి బాపు, సంగ బుచ్చయ్య, రవి కిరణ్, గొర్ల శ్రీనివాస్, వై సత్యనారాయణ, జగన్నాథ్ చారి, సంపత్, చంద్రమౌళి, చిలక రాజనర్సు, పెద్దపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈర్ల శంకర్‌కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గా నియమతులైన డాక్టర్ ఈర్ల శంకర్ ను బుధవారం జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రెండో విడత గొర్రెల పంపిణీ సంబంధించిన పెండింగ్ డిడి లను సత్వరమే ఇప్పించాలని కోరారు. స్పందించిన జాయింట్ డైరెక్టర్ ఈర్ల శంకర్ కురుమ గొల్ల లకు సంబంధించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వేనంక కుమార్, కోరే రంజిత్, ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు, యువత అధ్యక్షుడు వేనంక శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏనుగుల బీరయ్య, నాయకులు రాస అశోక్, అన్నం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల బంద్ సక్సెస్

### ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వేణు అరెస్ట్ .. 2వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై నిరసనగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపులో విద్యాసంస్థల బంద్ లో భాగంగా నిజామాబాద్ నగరం లోని ఖిల్లా కాలేజ్, కిల్లా స్కూల్, నాల్గల్ స్కూల్, సిరుపూర్, మోపాల్ స్కూల్, శంకర్ భవన్, మాణిక్ భవన్ , కోటగల్లి గర్ల్స్ హైస్కూల్లను ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో బంద్ చేయించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షల మంది నీట్ కు హాజరైన విద్యార్థుల భవిష్యత్తు నేడు ప్రశ్నార్థకంగా మారింది అని అన్నారు. పార్లమెంట్ లో నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై చర్చకు ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే మోడీ ఎందుకు చర్చకు సిద్ధంగా లేదని ప్రశ్నించారు. దీని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వానికి విద్యార్థులు అన్నా, వాళ్ళ భవిష్యత్తు అన్నా లెక్కలేదు అని అర్థం అవుతుంది అని అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే, విద్యార్థి సంఘాలుగా మేము చూస్తూ సహించబోము అని హెచ్చరించారు. నీట్ పరీక్షనీ నిర్వహించే ఎన్ టి ఏ ఏజెన్సీ ని తక్షణమే ప్రక్షాలన చేసి భద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముదిరాజ్ శివ, నిఖిల్ రెడ్డి, గాజా రెడ్డి హరీష్, వంశీ, సుర్జన్, రాహుల్, అభిలాష, సందీప్, సందీప్,, మోపల్ రెడ్డి, బాబుల్, శ్రీను, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నుకున్న ప్రజలకు కట్టుబడి పని చేశాము




### ఐనవోలు మండల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సిద్ధమే
### ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు, జెడ్పీటీసీ శ్రీరాములు

టైమ్స్‌ఆఫ్ వార్త-ఐనవోలు:

గత ఐదేళ్ల కాలంలో ఐనవోలు మండల గ్రామాల్లో తాము చేసిన అభివృద్ధి పనులు సంతృప్తినిచ్చాయని ఐనవోలు మండల ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు, ఎంపీటీసీ సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. గురువారం హనుమకొండ జిల్లా ఐనవోలు ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారులతో కలిసి హన్మకొండలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసి, ఎంపీటీసీ సభ్యులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం నిర్వహించి, వారిని శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఐనవోలు మండలం లోని గ్రామాల అభివృద్ధిలో మీ అందరి కృషి ఉందని, భవిష్యత్తులో అందరూ ఉన్నత పదవులను పొంది, ప్రజల అభిమానాన్ని పొందాలని సూచిస్తూ, అభినందించారు. అనంతరం ఎంపీపీ మధుమతి, జెడ్పీటీసీ గజ్జెల శ్రీరాములు మాట్లాడుతూ....ప్రజా ప్రతినిధులుగా తమను ఎన్నుకున్న ప్రజలకు కట్టుబడి పని చేశామని, ఐదేళ్ల కాలంలో గుర్తుండిపోయే ఎన్నో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. ప్రజలకు సేవచేయడానికి పదవులు ఉన్నా, లేకున్నా ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటామని, మండల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎంపీటీసీలు మాట్లాడుతూ.. ఎంపీపీ మధుమతి సహకారంతో అన్ని గ్రామాలలో పలు అభివృద్ధి పనులను చేశామని తెలిపారు. కొన్ని సంధ్బాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సైతం గొడవలు పెట్టుకున్న పరిస్థితులు ఉన్నాయని పలువురు ఎంపీటీసీ సభ్యులు ప్రస్తావించారు. పదవి విరమణ పొందిన ప్రజాప్రతినిధులను అధికారులు ఘనంగా సన్మానించి, రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, జిల్లా, మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-07-2024
6

# నిధులు లేవు.. విధులు లేవు..

- పేరుకు మాత్రమే ప్రజాప్రతినిధులు
- స్థిగ్దదహస్తంతో 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపిటీసీలు, జెడ్పిటిసిలు
- నిధులు లేని అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అంటున్న అధికార గణం
- పదవులకు నేటితో మంగళం స్పెషల్ అధికారుల రంగప్రవేశం భాగస్వామ్యం అంటున్న అధికార గణం



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అట్టహాసంగా ప్రచారం చేసి గ్రామాలలో ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా విజయం సాధించారు. ఈ పదవుల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఐదు సంవత్సరాలుగా ప్రోటోకాల్ ఉత్సాహ విగ్రహాలుగా మిగిలినామే తప్ప గ్రామాలలో వారు చేసింది ఏమి లేక చెప్పుకునేందు అసలు ఏమి చెప్పుకోవాలో తెలియక వారి పదవి కాలం గురువారంతో అట్టహాసంగా ముగిసింది. అందుకు ప్రత్యేకంగా ప్రతి మండల కేంద్రాలలో వీడ్కోలు సమావేశాలు అట్టహాసంగా ఏర్పాటు చేసుకొని పోరాడి గెలిచిన మాజీ నాయకులయ్యామని వాపోతున్నారు. ఎంపీపీ కావడానికి ఎంపీటీసీలను మచ్చిక చేసుకునేందుకు, జడ్పీ చైర్మన్ కావడానికి జెడ్పిటిసిలను ఎంతో వ్యయ ప్రయాసలతో ఎంపీపీ, జడ్పీ చైర్మన్ అనే సింహాసనం పై కూర్చున్నామె తప్ప ప్రజల కోసం ఏం చేశామన్న ఆలోచన వారిని కృంగతీస్తుంది. ప్రతి నెలలో అధికారకగణంతో మండల, జిల్లా పరిషత్ సమావేశాలు నిర్వహించి ప్రోటోకాల్ నాయకులుగా మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రతి మండల జిల్లా పరిషత్ సమావేశాలలో నిధుల కోసం ప్రభుత్వం పై ఈనాడు పోరాటాలు నిర్వహించకుండానే అధికారులపై ఆ పని చేయటంలో విఫ్లమయ్యారని, ఈ పని ఎందుకు చేయలే దని వివరణాల కోరారు తప్ప ఆయా ఎమ్మెల్యేలు, ఎంపీ నిధు లను తమ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించుకోలేకపోయారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మిగిలింది వారు ప్రయాణించే వాహనాల ప్లేట్ల కింద ఎంపీపీ, జెడ్పి చైర్మన్ అన్న అధికార దర్పంతో చేసింది ఏమిలేక.. చెప్పుకునేది ఏంటని వారికి వారే ప్రశ్నించుకుంటూ అధికారగడంపై కక్కలేక మింగలేక సన్మానాలు చేసుకొని అట్టహాసంగా వెనుతిరిగారు. నేటి నుండి వారు మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ జెడ్పిటిసిలుగా మిగిలిపోయారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 71 మండల పరిషత్తులలో 752 ఎంపీటీసీ ల పదవి కాలం ముగిసింది. వారి పదవి కాలం ముగిసిన మరుక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మండల ప్రజా పరిషత్ లకు స్పెషల్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏ ప్రభుత్వాలైన పంచాయతీ రాజ్ 5 అంచల వ్యవస్థను బలోపేతం చేస్తామని ప్రసంగాలతో ఉదరగొట్టారే తప్ప ఎంపీటీసీలు, జడ్పిటిసి లకు నిధులు, విధులు, ప్రోటోకాల్ గౌరవం వంటి అంశాలను బలోపేత చేసేందుకు ప్రభుత్వం ఎన్నడూ చర్యలు చేపట్టలేదని పదవి విరమణ చేసిన వారు వాపోతున్నారు. ఈ పదవులు ఎంపీ ఎన్నికలలో, ఎమ్మెల్యే ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పనికొస్తున్నాఏ తప్ప తమ పదవులకు వన్నె తెచ్చేందుకు ఆయా ప్రభుత్వాలు ప్రతి ఎంపీటీసీ, జెడ్పిటిసి ప్రాదేశిక ప్రాంతాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తే తమకు గౌరవం దక్కేది కదా అని అధికార పక్ష నాయకులు విమర్శిం చలేక, విపక్షాల సభ్యులు బాహాటంగా చెప్పుకోలేక సర్దుకొని పదవి విరమణ చేశారు. కొన్ని గ్రామాలలో సైతం చిన్నపాటి పనులను చేపట్టేందుకు ప్రభుత్వ నిధులు లేక తమ వంతుగా సొంత నిధులతో పనులు చేపట్టిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక సమయాలలో అగ్రనాయకత్వం ఎంతో ఆప్యాయత చూపి ఎన్నికల అనంతరం నాయకత్వం కనీస ప్రాధాన్యత కల్పించడంలో విక్రమవుతుందని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. శుక్రవారం నుండి మాజీ నా ఏ కులం అయ్యామే తప్ప ప్రజలకు ఏమి చెప్పుకోవాలని మదనపడుతూ వీడ్కోలు సమావేశాలలో నిరాశతో వెలుతిరిగారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే ముందు విధులు, నిధులు, కేటాయించిన అనంతరమే ఎన్నికలను జరపాలని, లేకపోతే లక్షలు కుమ్మరించి గెలిచి ఐదు సంవత్సరాల పాటు అధికార పార్టీ నాయకులను ఎన్నుకునేందుకు పనికి వస్తానే తప్ప గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చలేక, కనీసం ప్రజలు నీరు తాగే బోర్లను,చిన్నపాటి పనులకు కూడా చేపట్టలేక పోతున్నాం అన్న అంతర్మదనంలో పదవి విరమణ చేయడం శోచనీయమని వాపోతున్నారు.

## దళితుల ఐక్యతకై యూత్ ఆర్గనైజేషన్ ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దళితులందరినీ ఏకం చేసి, దళితుల ఐక్యతను చాటడమే లక్ష్యంగా చెన్నూరు దళిత యూత్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ సొసైటీ స్థాపించినట్లు సొసైటీ అధ్యక్షుడు మంతెన సదానందం గురువారం ప్రకటనూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆర్గనైజేషన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి, నూతన కమిటీని సైతం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షునిగా మంతెన సదానందం,ఉపాధ్యక్షుడిగా గాలిపెల్లి సురేందర్,ప్రధాన కార్యదర్శిగా వడ్లూరి వేణు,సంయుక్త కార్యదర్శిగా రామంచ తిరుపతి,కోశాధికారిగా ఏల్పుల కిరణ్,కార్యనిర్వాహక సభ్యులుగా ఆకారం సతీష్,కన్నూరి రాంబాబు,బెక్కం ప్రసాద్,కనకం రామకృష్ణ,ఆవునూరి శంకర్, లింగంపల్లి శ్రీధర్,దాసరి నరేష్, మంతెన రమేష్,దాసరి శేఖర్,చొప్పదండి స్వామి,ఏల్పుల నోయల్, మంతెన మురళి,మంతెన రాజశేఖర్,కుంటాల సతీష్,చొప్పదండి జోష్‌లను ఎన్నుకున్నారు.

## హైకోర్టు మాజీ జస్టిస్ పి. ప్రకాష్ రావును కలిసిన న్యాయవాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరానికి విచ్చేసిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి. ప్రకాష్ రావు ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు భవనాల గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులు అందరూ నూతన చట్టాల మీద అవగాహన కలిగించడం కోసం సెమినార్లు నిర్వహించాలని తెలిపారు. న్యాయవాద సమస్యలపై పలు అంశాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కృపాకర్ రెడ్డి, రాజ్ కుమార్ సుబేదార్, వాల్గొట్ రవీందర్, మాణిక్ రాజు, వెంకటరమణ గౌడ్, పిల్లి శ్రీకాంత్, ఉదయ్, పులి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయంలో చోరీ.. 2వేల నగదు బంగారం చోరీ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ గ్రామంలోని గంగమ్మ ఆలయంలో బుదవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డారని ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు గంగమ్మ ఆలయంలోని 6 గ్రాముల బంగారం, హుండీ తాళం పగులగొట్టి అందులోని రూ. 2వేల నగదును ఎత్తుకెళ్లాడని ఎస్ఐ తెలిపారు. 2వేల నగదుతో పాటు బంగారు మంగళసూత్రం,20 గ్రాముల వెండి పట్టిలు, ఎత్తుకెళ్లినట్లు గంగమ్మ తల్లి మంగల్ పహాడ్ ఆలయ గంగపుత్ర సంఘం అధ్యక్షులు రాంబోయి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## జాతీయ రహదారిపై కుంగిన మ్యాన్‌హోల్ మరమ్మత్తులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ డివిజన్ విజయవాడ జాతీయ రహదారిపై బావార్చి హెూటల్ సమీపంలో గత వారం రోజుల క్రితం భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మ్యాన్ హెూల్ కుంగడంతో అక్కడ పెద్దగొయ్యి ఏర్పడింది. దీంతో సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి మేనేజర్, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తో కలసి గురువారం రోజు మరమ్మత్తు పనులను పరిశీలించడం జరిగింది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగించే విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. మ్యాన్ హెూల్ మరమ్మతు పనులను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని జలమండలి మేనేజర్ రాజుకు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసు దాడులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్రనగర్ గ్రామంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ఏసీపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీఐ పూరషోత్తం,గజేందర్, అనిల్,నర్సన్న లు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 7 గురు పేకాట రాయులను,7సెల్ ఫోన్స్, రూ .24,420/-నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం నందిపేట్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించారు.

## కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్‌ఆకస్మిక తనిఖీ

### ప్రజలను అప్రమత్తంగా ఉంచుతూ ప్రజలకు ఎప్పుడూ పోలీసులు అందుబాటులో ఉండాలి : సీపీ అవినాష్ మహంతి.



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పోలీసులకు సూచించారు. గురువారం సైబరాబాద్ పరిధిలోని కూకట్పల్లి డివిజన్ కెపిహెచ్ బి పోలీస్టేషన్ ను సీపీ అవినాష్ మహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చి కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రజలను ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంచుతూ ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు కెపిహెచ్ బి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తోపాటు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా 77వ జయంతి వేడుకలు

### ఘన నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పేద ప్రజల అభివృద్ధికి కృషి చేసిన వంగవీటి మోహన రంగా ఆశయాలను కులమతాలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. దివంగత వంగవీటి మోహన రంగా 77వ జయంతిని పురస్కరించుకుని కెపిహెచ్బి కాలనీలో టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి అయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాపు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, భరత్ కుమార్ కొప్పిశెట్టి, దినేష్ ఎల్ రాజా ,గంధం రాజు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, ఇతర కాపు సంఘం నాయకులు, పాల్గొన్నారు...


## మాక్లూర్ మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, జె. ముత్తన్న, గురువారం 01- 07 -2024. రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భముగా ఎండిఒ శ్రీమతి క్రాంతి, ఎంపీఓ తోపారం శ్రీనివాస్, పంచాతీరాజ్ ఏఈ శ్రీనివాస్, పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఎంపీపీ, ఎంపీటీసీ ల 5 సంవత్సరాల పదవికాలం ముగియడముతో ప్రత్యేక అధికారిగా ఈయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా మండలములోని అన్నిగ్రామాల పంచాయతీ సెక్రెట్రి లు ఆయనకు పుష్పగుచ్చము ఇచ్చి స్వాగత్తించారు.

## అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రత్యేక అధికారిగా శ్రీ గోవిందరావు బాధ్యతల స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అబ్దుల్లాపూర్మెట్ మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ,కో ఆప్షన్ సభ్యులు,ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో గురువారం హయత్ నగర్ లోని అబ్దుల్లాపూర్మెట్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా శ్రీ గోవిందరావు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## రాజకీయ దురంధరుడు వంగవీటి మోహన్‌రంగా 77వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక విప్లవకారుడు, రాజకీయ దురంధరుడు వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కూకట్పల్లి కంటెస్టడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని స్థానిక మయూరి నగర్ లోని ఓల్డ్ ఏజ్ వెల్ఫేర్ సెంటర్ వృద్ధాశ్రమం లో పండ్లు పంచి ,అలాగే ఆశ్రమం సంబంధించిన శిశుమందిర్ స్కూల్లో విద్యార్థులతో కలిసి కేకు కట్ చేసి చాక్లెట్లు పంచడం జరిగింది,ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్,హెచ్ ఎన్ మూర్తి, కొల్లా శంకర్,కలిగినిడి ప్రసాద్,యరా రఘు,ఆవుల రంగబాబు, ఆత్మూరి మోహన్,వీర గడ్డం,అడపా శేషు, చైతన్య, హనుమంతు,పాదం సూర్య, యోగేష్ భోగది, పులగం సుబ్బు, అడబాల షణ్ముఖ,ఎస్ కె డి కె యూత్ జనసేన నాయకులు, పాల్గొన్నారు...





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక



## శాడిస్ట్ సాల్మన్ రాజ్ ను తొలగించండి...

**ముకుమ్మడిగా డిప్యూటీ కమిషనర్ రమేష్ కి ఫిర్యాదు చేసిన ఎస్ ఎఫ్ ఏ లు...**

**ఆయన ఓ శాడిస్ట్ అధికారి కార్మికుల ను కాల్చుకు తింటాడు...ఎస్ ఎఫ్ ఏ లు...**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

సంవత్సర కాలంగా మూసాపేట్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాల్మన్ రాజ్ యొక్క అరాచకాలు తట్టుకోలేక శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ ఎఫ్ ఎ లు ముకుమ్మడిగా డిప్యూటీ కమిషనర్ కి కంప్లైంట్ చేయడం జరిగింది.వివరాల్లోకి వెళితే శానిటేషన్ విభాగంలో పని చేస్తే పారిశుద్య కార్మికుల సమస్యలపై (డెత్ ఫైల్స్,మెడికల్ ఫైలు )పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని,వారికి ఇవ్వాల్సిన సామాగ్రి అనగా (సున్నం,బ్లీచింగ్,చీపుర్లు)సకాలంలో అందట్లేవని ఇచ్చే సామాగ్రి కూడా అరకొరగా ఇస్తున్నారు అని మెడికల్ ఆఫీసర్ ని అడగడంతో నా మీద మీటింగ్ లో పై అధికారి దగ్గర చెప్తారా అని నన్ను డైరెక్ట్ గా మీకు అడిగే అంత దమ్ముందా, మీ అంతు చూస్తా అని బెదిరించి,దుర్భాషలాడి వ్యక్తిగతంగా,ఎస్ఎఫ్ ఏ లను కొట్టడానికి ప్రయత్నించడం జరిగింది.ఆ క్రమంలో కొంతమంది ఎస్ఎఫ్ఎలు వాదించడం తో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొవడం జరిగింది.ఎస్ ఎఫ్ ఏ లు మా హక్కులను అడగడం కూడా తప్పా అని ప్రశ్నించడంతో వారిని వ్యక్తిగతంగా దూషిస్తూ బూతు మాటలతో వ్యక్తిగతంగా దాడి చేయడం జరిగింది.ఈ ప్రక్రియను ఖండిస్తూ సర్కిల్ లో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఎ లు అందరూ విధులు బహిష్కరించి ఆఫీస్ గేట్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించి,పెద్ద ఎత్తున మెడికల్ అధికారికి వ్యతిరేక నినాదాలు చేసి ఆ తర్వాత డిప్యూటీ కమిషనర్ రమేష్ కి ఫిర్యాదు చేసి లెటర్ ను ఇవ్వడం జరిగింది....

## ప్రజా సమస్య లపై అధికారులు త్వరగా స్పందించాలి



**అధికారులు కొందరు బీఆర్ ఎస్ తొత్తుల్లా**

**పని చేస్తున్నారు వారిని ఉపేక్షించేది లేదు... బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రజా అవసరాల మేరకు అధికారులు పనిచేయాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. ఇంకా కొంతమంది అధికారుల తీరు, మైండ్ సెట్ కొంచెం కూడా మారలేదని అలాంటివారు టిఆర్ఎస్ కండువా కప్పుకుని కార్యకర్తల మాదిరి పనిచేయవచ్చని సూచించారు. ప్రజా ప్రయోజనాల కోసం సూచించిన పనులు సైతం అధికారులు చేయకపోవడంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి రమేష్, గురువారం మూసాపేటలోని మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సమయంలో జోనల్ కమిషనర్ లేరు మూసాపేట కూకట్పల్లి డిప్యూటీ కమిషనర్లతోనూ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో ఆయన సమావేశం అయ్యారు ఈ సందర్భంగా నాయకులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మాజీ అధ్యక్షులు శేరిసతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, సయ్యద్ బాబు, తదితరులు మూకుమ్మడిగా టౌన్ ప్లానింగ్ అధికారులపై ధ్వజమెత్తారు. ఇన్నేళ్ల కూకట్పల్లి మున్సిపల్ చరిత్రలో ఇలాంటి అధికారులను తాము చూడలేదంటూ టిపిఓ మల్లేశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దోమల బెడద తాగునీరు పారిశుధ్యం డ్రైనేజీ వంటి సమస్యలపై కూడా అధికారుల నుంచి కనీస స్పందన లేకుండా పోయిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకొచ్చిన సమస్యలపై అధికారులు ఏమాత్రం స్పందించట్లేదని పరిస్థితి ఇలాగే కొనసాగితే మున్సిపల్ కార్యాలయం ముందు ప్రతిరోజు ధర్నాకు దిగే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకుల కబంధహస్తాల్లో ప్రభుత్వ కార్యాలయాలు స్థలాలు ఉన్నాయని వారి నుంచి వెంటనే వాటిని విడిపించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రమేష్ సూచించారు. వేల కోట్లు ఖర్చు పెట్టాను 90 శాతం పనులు పూర్తయ్యాయి అని చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధికి వర్షం వస్తే నాళాలు పొంగి ఇళ్లల్లోకి నీళ్లు ప్రవహించేది కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఇద్దరూ డిప్యూటీ కమిషనర్లతో కొన్ని సమస్యలను ప్రస్తావించి వాటిని గడువులోగా పరిష్కరించాలని లేనిపక్షంలో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య విట్టల్ రెడ్డి పుష్పారెడ్డి రేష్మ,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,శివ చౌదరి,తదితరులు పాల్గొన్నారు...

## అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా గంజాయి పట్టివేత







టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

పోలీసుల తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడ్డ సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం పెద్ద అంబర్పేట్ ఔటర్ రింగ్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన మారుతి ఎర్టిగా(ఒడి10 ఆర్ 1966) కారును అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు ఆపి తనిఖీలు చేపట్టారు.కారులో చట్ట విరుద్ధంగా తరలిస్తున్న 27 కిలోల గంజాయి (36 ప్యాకెట్లు) పోలీసులకు లభించాయి.గంజాయిని స్వాధీనం స్వాధీనం చేసుకొని కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులను విచారించగా ఒడిశా రాష్ట్రానికి చెంది చేపల వ్యాపారం చేసే బలరాం దళి (23), విద్యార్థి రాజు కపస్య (20), కారు యజమాని కుమారుడు, విద్యార్థి, విజయ్ హల్దార్(22), మరో మైనర్ బాలుడుగా పోలీసులు గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. క్లూస్ టీం సహాయంతో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది. నిందితుల నుండి 26 కిలోల 36 గంజాయి ప్యాకెట్లు, మారుతి ఎర్టిగా కారు,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు.

## దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి

**ఘనంగా నివాళులు...**

**దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది...**

**భారత కమ్యునిస్టు పార్టీ కార్యదర్శి ఉమా మహేష్...**




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆద్యుడు విస్నూరు రాంచంద్రారెడ్డి నిరంకుశత్వానికి, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరోచితమైన పోరాట పటిమను ముందుతారాలకు అందించిన సాయుధపోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది,వారి పోరాట పటిమను పునికి పోచుకొని భవిష్యత్ తరాలకు న్యాయమైన, స్వచ్ఛమైన,కుల మత రహిత సమసమాజాన్ని అందివ్వాలని పిలుపునిచ్చారు. నేడు రాజకీయ పార్టీలు అమరుల త్యాగాలను కేవలం ఒక కులానికో, లేదా మతానికి ఆపాదించడం సమంజసం కాదని వారు సమస్త ప్రజలకు భూమి కోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజల స్వతంత్రం కోసం వారి భవితకు ప్రాణత్యాగం చేశారని, నేడు మనం చేసే పని వల్ల వారి త్యాగాలకు అర్థం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉజ్జిని హరినాథ్ రావు ,తోటపల్లి శంకర్,రాములు,సహదేవ్,కృష్ణోజీ,శ్రీనివాస్,యాదయ్య,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు...

## గంగమ్మ తల్లి ఆలయంలో చోరీ..

## 2వేల నగదు బంగారం చోరీ..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయంలో బుదవారం అర్దరాత్రి గ్రామానికి చెందిన వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డారని ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు గంగమ్మ తల్లి ఆలయంలోని 6 గ్రాముల బంగారం, హుండీ తాళం పగులగొట్టి అందులోని రూ.2వేల నగదును ఎత్తుకెళ్లాడని ఎస్ఐ తెలిపారు. 2వేల నగదుతో పాటు బంగారు మంగళసూత్రం,20 గ్రాముల వెండి పట్టీలు, ఎత్తుకెళ్లినట్లు గంగమ్మ తల్లి మంగల్ పహాడ్ ఆలయ గంగపుత్ర సంఘం అధ్యక్షులు రాంబోయి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## దొడ్డి కొమరయ్యకు నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా నాగారం మండలం డి. కొత్తపల్లి గ్రామంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ పాల్గొని మాట్లాడుతూ 1940 దశకంలలో రాచరికపు వ్యవస్థకు భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముఖ్యపాత్ర పోషించాడు అని అన్నారు. కామ్రేడ్ దొడ్డి కొమరయ్య నాయకత్వాన్ని సహించలేని విసునూరి దేశముఖ్ రామచంద్రారెడ్డి తన గుండాలతో 1946 జూలై 4న జరిపినటువంటి కాల్పులలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వం పొందారు. కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకు పోవడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్‌జిల్లా నాయకులు భయం లింగయ్య, యెషబోయిన లింగయ్య నాతి ఉప్పలయ్య, కాత కొమరయ్య, సైదులు, సంజీవ్, సాగర్, జానీ, మందడి శ్రీధర్, బోల్క పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

## 127'వ జయంతి వేడుకలు...

**ఘనంగా నివాళులు అర్పించిన వడ్డే పల్లి రాజేశ్వర్ రావు**

**భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు**

**ఒక మహెూజ్వల శక్తి... రాజేశ్వర్ రావు**





టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127'వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఉషా ముల్లపూడి హాస్పిటల్ సర్కిల్ చౌరస్తాలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహెూజ్వల శక్తి.వారు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం.సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి,దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు.కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు,నిరుపేదలు కోసం అయిన అనుచరులతో కలిసి దేశం కోసం ధర్మం కోసం బ్రిటీషు సామ్రాజ్యమనే ఢీకొన్నా మహా శక్తివంతుడుఅయిన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సీతారామరాజు,షేక్ షాజహాన్,కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య ఆశయాల కోసం పోరాడుదాం



టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా తన చిత్ర పటానికి జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి చౌరస్తాలో పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ...

తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలన, రాజకార్ల దౌర్జన్యాలు, దొరల భూస్వాముల అగడాలని ఎదిరిస్తూ దున్నే వానికే భూమి దక్కాలని, సమాజంలో ప్రజలందరూ సమానంగా జీవించాలని కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఏర్పడిన ఆంధ్ర మహాసభ పోరాటాల పట్ల ఆకర్షతుడైన కడవెండి గ్రామ యువకిశోరం దొడ్డి కొమరయ్య నాడు విసునూరు దొరకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ ప్రదర్శనలో పాల్గొన్నాడు. ఆ ప్రదర్శన పై విసునూరు దొర భూస్వామి కాల్పులు జరపగా దొడ్డి కొమరయ్య అమరుడుయ్యాడు. తన అమరత్వంతో రైతాంగ పోరాటం సాయుధ రూపాన్ని తీసుకొని వీరోచిత పోరాటాలు నిర్వహించి నిజాం ప్రభువు, భూస్వాములు ఊర్లు విడిచి పారిపోయేలా చేసి లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిందని అంతటి మహత్తర పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్,వ ంందడి శ్రీధర్, బోల్క పవన్, దాసరి నాగరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
05-07-2024


## ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు

### బాన్సువాడ ఎంపిపి దొడ్ల నీరజా వెంకట్ రాంరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలం ఎంపీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటివరకు మా విధినిర్వహణలో భాగంగా మాకు పూర్తి సహాయ సహకారాలు అంధజేసిన ప్రతిఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు. ముఖ్యంగా మా పై విశ్వాసం ఉంచి ఈ గొప్ప బాధ్యతను సంపూర్ణంగా పూర్తి చేయడం లో తమ వెన్నంటే ఉండి మమ్మల్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిన మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బాన్సువాడ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతాభి వందనాలు, పోచారం కుటుంబ సభ్యులకు మా ప్రత్యేక కృతజ్ఞతలు.మా ఈ పదవి కాలంలో మాకు తోడై నిలిచిన కొల్లూరు, నాగారం రైతునగర్ గ్రామ ప్రజలకు అభివృద్ధిలో భాగమైన బాన్సువాడ మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలందరికీ మా ప్రత్యేక ధన్యవాదములు.జిల్లా స్థాయి అధికారులందరికి, బాన్సువాడ డివిజన్ స్థాయి అధికారులకు మా యొక్క ప్రత్యేక ధన్యవాదములు. బాన్సువాడ ఎంపిడిఓ బషీరుద్దిన్ ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు.అదేవిధంగా బాన్సువాడ మండల పరిషత్ పాలకవర్గ సభ్యులైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, బాన్సువాడ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, మండలం పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, నాయకులు కార్యకర్తలు, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు వారి పాలకవర్గం సభ్యులు, మండలం పరిదిలోని అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు, ధన్యవాదములు, తెలిపారు.

## ఇల్లందలో స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త–వర్ధన్నపేట



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రములో స్వామి వివేకానంద 122వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం వర్ధన్నపేట మండలములో గల విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, అత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి, జన్ను రాములు, మండల యూత్ పోనుగోటి చందర్ రావు, మైనాల శ్యామలరావు, కొండేటి సంపత్, పిట్టల రాజు, కంజర్ల రవీందర్, మదిషెట్టి లక్ష్మణ్, పట్టణ యూత్ తిరుపతి సురేష్, అయిత ఎల్లయ్య, గబ్బిట బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్ పైకి 200 రాకెట్లు

ఇజ్రాయెల్ , లెబనాన్ లోని హెజ్‌బొల్లాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గ్రూప్ సీనియర్ కమాండర్ మహమ్మద్ నామేహ్ నజీర్‌ను ఓ వైమానికి దాడిలో ఇజ్రాయెల్ హతమార్చిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా ఆ దేశ సైనిక స్థావరాలే లక్ష్యంగా 200 కు పైగా రాకెట్లు, 20 కి పైగా ఆత్మాహుతి డ్రోన్లు ప్రయోగించినట్టు హెజ్‌బొల్లా ప్రకటించింది. గాజాలో పోరు ప్రారంభమైన తరువాత ఈ గ్రూపు జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇదీ ఒకటి. లెబనాన్ భూభాగం నుంచి కొన్ని రాకెట్లు ఇజ్రాయెల్ లోకి ప్రవేశించాయని, చాలా వాటిని కూల్చేసినట్టు టెల్ అవీవ్ తెలిపింది. హెజ్‌బొల్లా దాడుల తరువాత ఇజ్రాయెల్ సైన్యం కూడా దక్షిణ లెబనాన్ ప్రాంతంపై విరుచుకుపడింది. రామ్యేహ్, హూలా పట్టణాల్లోని ఆ గ్రూపు మిలిటరీ నిర్మాణాలపై పెద్ద ఎత్తున దాడులు జరిపినట్టు వెల్లడించింది. హూలా పై జరిపిన దాడిలో ఒకరు మృతి చెందినట్టు లెబనాన్ వార్తా సంస్థ వెల్లడించింది.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:



తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి గురువారం హనుమకొండలోని ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యాలయములో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో జి.రాంరెడ్డి, ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, హనుమకొండ, అధికారులు, కులసంఘాల నాయకులు హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలదండ వేసి, పుష్పాలతో ఘన నివాళు లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జి.రాంరెడ్డి, ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి హనుమకొండ మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య జీవితం మన అందరికీ ఆదర్శనీయమని, అతని ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో అధికారులు, కులసంఘాల నాయుకులు, ముదిగిరి ఓదేలు కురుమ మండల నరసింహా రాములు, కురుమ అన్న రాజు కురుమ అమృత కుమారస్వామి మల్లెల సిద్ధిరాములు బుట్టి శ్యామ్ యాదవ్, ఆసనాల శ్రీనివాసు, కె.లింగయ్య, పోతరాజు, రమేష్, కె.ప్రకాష్, వేల్పుల రమేష్, కాడబోయిన ఇన్నయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలలో తనిఖీలు నిర్వహించాలి

### ఎన్‌ఎచ్‌ఆర్ సి ఆధ్వర్యంలో డీఈవోకు వినతి పత్రం

టైమ్స్ఆఫ్ వార్త–హనుమకొండ జిల్లా:



హనుమకొండ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, ప్రత్యేక దృష్టి సారించాలని, కొన్ని పాఠశాలలో జరిగే అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎచ్‌ఆర్సి (జాతీయ మానవుల హక్కుల కమిటీ) రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, హనుమకొండ జిల్లా కమిటీ, విద్యా శాఖాధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ మాట్లాడుతూ....జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, విధి విధానాలకు అనుగుణంగా, విధ్యార్థులు, ఉపాధ్యాయులు సమాన హక్కులు పొందేలా.... ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని డీఈవో కు విజ్ఞప్తి చేసారు. అంతే కాకుండా విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం అధిక ఫీజు వసూళ్లను నియత్రించాలని, పుస్తకాల విక్రయాలు, అనుమతి లేని పాఠశాలలు, సెలవు దినాల్లో కూడా పనిదినం అని చెప్పి, అటు విధ్యార్థులను, ఉపాధ్యాయులను వేధిస్తున్న పాఠశాలలు, రాష్ట్ర సిలబస్ చెప్పే అనుమతి ఉండి, కేంద్రీయ విద్యావిధానం ఉందని తల్లి దండ్రులను హేమర పాటుకు గురి చేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన విజయ గర్వం

నిండిపోయింది. స్టేడియం బయట మెరైన్ డ్రైవ్ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసి పోయింది. ఆటోగ్రాఫ్ చేసిన టెన్నిస్ బాల్స్‌ను స్టాండ్స్‌లోకి విసిరిన క్రికెటర్లు.. అభిమానులకు మరింత కిక్కు అందించారు.

### కోహ్లి, రోహిత్ క్రేజ్

భారత క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఓపెన్ బస్ పరేడ్ జరిగింది. అభిమాన విశ్వవిజేత క్రికెటర్లను చూసేందుకు, విన్నింగ్స్ చీర్స్ కొట్టేందుకు లక్షలాది మంది అభిమానులు మెరైన్ డ్రైవ్‌కు వచ్చారు. ఓపెన్ బస్‌లో కుల్దీప్ యాదవ్ మూడు రంగాల జెండాతో ముందు నిలువగా.. అర్షదీప్ సింగ్ జాతీయ పతాకం ఊపుతూ కేరింతలు కొట్టాడు. ఓపెన్ బస్ పరేడ్ వాంఖడే స్టేడియంకు చేరుకునే క్రమంలో.. విరాట్ కోహ్లి అభిమానులకు మరుపురాని అనుభూతి అందించాడు. టీ20 ప్రపంచకప్‌తో సందడి చేస్తున్న కోహ్లి.. రోహిత్ శర్మను సైతం పిలిచాడు. హిట్‌మ్యాన్‌తో కలిసి పొట్టి ప్రపంచకప్ టైటిల్‌ను ఎత్తుకోవటంతో%ా% అభిమానులు ఊగిపోయారు.

## దమ్మన్నపేటలో వైస్ ఎంపీపీకి ఘన సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త–వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఎంపీటీసీచొప్పరి సోమలక్ష్మికి ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా దమ్మన్నపేట గ్రామ ప్రజలు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సెక్రెటరీ జ్యోతిలత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ భూక్య రమేష్ నాయక్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ బండి రమేష్, వెటర్నరీ డాక్టర్ భూక్య రాజేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సోమలక్ష్మి మాట్లాడుతూ.... వీడ్కోలు సభలో మాట్లాడడానికి కొంత బాధ ఉన్న మరి తప్పనిసరిగా దిగిపో వాల్సిన అవసరం ఉన్నది. తనను నమ్మకంతో గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశాము. మేము పనిచేసిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సహకారంతో అదే విధంగా కేఎన్ఆర్ సహకారంతో ప్రతి బజారుకు ప్రతి ఇంటికి సిసి రోడ్లు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, రైతు వేదికలు చేయించారు. మా పిరియడ్లో గ్రామానికి ఎంతో కొంత చేశామనే ఫీలింగ్ తో సంతోషంతో ఉన్నామని తెలియజేశారు. రాబోయే కాలంలో కూడా గ్రామ డెవలప్మెంట్ కోసం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు, ఏకగ్రీవానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేపర్ లీకేజీ మాఫియా దోపిడికీ వత్తాసు పలుకుతున్న మోడీ ప్రభుత్వం

### పేపర్ లీకేజీలతో నష్టపోతున్న విద్యార్థులు

### న్యాయం చేయకపోతే పార్లమెంటు ముట్టడిస్తాం

### దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ హన్మకొండలో విజయవంతం

### కేయూ క్రాస్ రోడ్ నుండి అశోక జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ, రాస్తారోకో

టైమ్స్ఆఫ్ వార్త–హనుమకొండ జిల్లా:




దేశంలో 10 సంవత్సరాల నుండి వివిధ పోటీ పరీక్షల పేపర్లు 65 వరకు లీకేజీలు జరిగినప్పటికీ, పేపర్ లీకేజీలను అరికట్టి, దేశంలోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్, ఎన్.ఎస్.యు.ఐ, పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ, పి.డి.ఎస్.యు, యు.ఎస్.ఎఫ్.ఐ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమం హనుమకొండ జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు, ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉ పాధ్యక్షులు రాచకొండ రంజిత్, యుఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలవత్ రాజేష్, పి.డి.ఎస్.యు. జిల్లా కార్యదర్శి బాశబోయిన వేణు రాజ్ లు మాట్లాడుతూ... దేశంలోని పేదవర్గాలను ఉన్నత వైద్య విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే నీట్, యూజీసీ నెట్ పేపర్ల లీకేజీలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీల వలన పేద విద్యార్థులు నష్టపోతున్న మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు?. దేశంలో పేపర్ లీకేజీ మాఫియా దోపిడీకి మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం వల్లనే పేపర్ లీకేజీలమయం యదేచ్చగా కొనసాగుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా దేశంలో పేపర్ లీకేజీ ఘటనలకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్ అయిన ప్రాంతాలను, సెంటర్లను గుర్తించి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని, పేపర్ లీకేజీలతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ని రద్దు చేసి, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అవసరమైతే




విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి దేశ పార్లమెంటును ముట్టడిస్తామని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్, కసరబోయిన రవితేజ, మహేష్, గణేష్, ముషీరఫ్, సృతిన్, ప్రణీత్, గణేష్ ,పవన్, పృథ్విరాజ్, మానపాక చరణ్, వంశీ, శరత్, రంజిత్ , బాలగోని రాకేష్, మెరుగు రాజేష్, మహేష్ ఓమ్, జి.సురేష్ నాయక్,శివ కుమార్, అర్జున్, జస్వంత్ వికాస్, రూపేష్, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)..

దొడ్డి కొమరయ్య, స్వామి వివేకానందన వర్ధంతి, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మదినం పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.... ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు ప్రజాప్రతినిధులుగా బాగా పనిచేశారని మంత్రి సభ్యులను అభినందించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆలేరు బైపాస్ పనులు 40 కోట్లతో పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల ద్వారా ఎన్నికైన అనంతరం సంతరించిన ఈ పదవులు ప్రజల కోసమని, వారి కోసం మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు, ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా వుండాలని మంత్రి కోరారు. యాదగిరిగుట్ట సంబంధించి ఆటోల సమస్యలను పరిష్కరించి ఆటోలను గుట్ట పైకి అనుమతించి ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించడం జరిగిందని అన్నారు. యాదగిరిగుట్టలో షాపులు పోయినవారికి, ఆలయ అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన వారికి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు, యాదగిరిగుట్ట క్షేత్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రజలకు, వ్యాపారులకు సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి వివరించారు, త్వరలోనే ముఖ్యమంత్రిని ఆహ్వానించి యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధి పనులను సమీక్షించనున్నట్లు తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫంగా గురించి నిన్ననే రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, సెప్టెంబరు చివరి లోగా 210 కోట్లతో ప్రతి గ్రామానికి గోదావరి నీళ్లను మిషన్ భగీరథ ద్వారా అందిస్తామని తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాలలో బస్వాపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేస్తామని తెలిపారు, అంతేగాక టెండర్లను పిలవబోతున్నట్లు తెలిపారు. రైతాంగానికి మేలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశంలో తెలిపిన విధంగా ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆగష్టు 15 లోగా రూ.2లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. . ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా పార్టీలకతీతంగా ప్రజలకు ప్రభుత్వానికి స్థానిక సంస్థల ప్రతినిధులు వారదులుగా పనిచేశారని, జిల్లా మంత్రి నేతృత్వంలో అందరి భాగస్వామ్యంతో ఇంకా అభివృద్ధి పనులు చేసుకుందామని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ఈ రోజు పదవీ కాలం పూర్తి చేసుకొన్న ప్రజాప్రతినిధులందరికీ వారి పదవీ కాలంలో అనేక అభివృద్ధి పనులు చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శీశైలం, జడ్పిటిసి అనూరాధ, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

(ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ మూడు గనులనూ సింగరేణికే కేటాయించాలని రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

### ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

2010లో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసింది. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మూడు క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించింది. 2014 తరువాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదు. హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలి వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలి. ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉంది. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణను చేర్చాలి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066



జనరల్ న్యూస్
GENERAL NEWS


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
05-07-2024



# పదవికాలం పూర్తి చేసుకున్న ప్రజా ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



గత ఐదు సంవత్సరాలుగా ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిలుగా గెలుపొంది ప్రజా సేవలో మమేకమై నేడు పదవి విరమణ పొందిన ప్రజాప్రతినిదులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆత్మీయ సమ్మేళనం లో ఘనంగా సన్మానించారు. గురువారం నాడు తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు ప్రజా ప్రతినిధిగా గెలుపొంది వివిధ హోదాలో ఉన్నవారు. మండల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి కోసం వారు చేసిన కృషి అమోఘమని అన్నారు. ప్రజా ప్రతినిధి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి అభివృద్ధి చేసినప్పుడే వారి పదవికి వన్నెతెచ్చిన వారు అవుతారని అని చెప్పారు. ప్రజా ప్రతినిధికి పదవి విరమణ తప్పదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ నెమరుగొ మ్ముల స్నేహలత ,జడ్పిటిసి దుపటి అంజలి రవీందర్, ఎంపీటీసీలు దారవత్ జమీలాల్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూర్య రాములు, తహసీల్దార్, ఎంపీడీవో,తో పాటు వివిధ శాఖల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, సుంకరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి




టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోనీ తెలంగాణ చౌరస్తా వద్ద దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నాడు నైజాం దొరలకు వ్యతిరేకంగా ఎర్రజెండా తమ బుజస్కందాల పైన మోస్తూ విరోచితమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర దొడ్డి కొమురయ్య గారికి ఉందనీ పలువురు అన్నారు. విసునూరు దేశ్ముఖ దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర దొడ్డి కొమురయ్యేది. పేద ప్రజల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న దొడ్డి కొమురయ్యను ఆనాడు నైజాముఖాలు కొమురయ్య మీద కాలుపులు జరిపారు. ఆ కాల్పుల్లో వీర మరణం పొందిన దొడ్డి కొమురయ్య గారు స్పూర్తితో ఈనాటి యువత ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందనీ చెప్పారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ,బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, యాదవ నవనిర్మాణ సమితి రాష్ట్ర నాయకులు బుక్కరాజు తిరుపతి, కడారి లింగయ్య, పానగంటి శీను, చేను శ్రీనివాసు, రమేష్, పతేపురం యాదగిరి, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, చిత్తలూరి సోమయ్య, పులిమామిడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో సుందరయ్య కాలనిలో ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య కాలనీ గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పడినా కాలనీ అభివృద్ధి చేయడంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు పాలక పక్షం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.సుందరయ్య కాలనీవాసులకు కనీసం నడవడానికి రోడ్డు లేకపోవడం తో ఎంతో ఇబ్బందులకు గురయ్యే వారని అని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ప్రాంత ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారన్నారు. తాను ఈ ప్రాంత పర్యటనకు వచ్చిన సందర్భంలో రోడ్డును చూసి తాను వెంటనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కోటి రూపాయలు కేటాయించానని ఆయన చెప్పారు. కేటాయించిన వెంటనే మంజూరు చేయించి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఘనత తమకే దక్కిందని ఆయన చెప్పారు. రానున్న ఐదు సంవత్సరాల పాలనలో సుందరయ్య కాలనీతోపాటు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిదూతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు ,కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మి లాల్, కందుకూరి లక్ష్మాయ్య, తిరుమణి యాదగిరి, మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ తోపాటు సుందరయ్య కాలనీ వాసులు చింతకుంట్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో కూలిన మరో బ్రిడ్జి..
## 16 రోజుల్లో 10వ సంఘటన

పాట్నా: బీహార్‌లో వంతెనలు కూలిపోయే సంఘటనలు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లోనే సరన్ జిల్లాలో రెండు వంతెనలు కూలగా, తాజాగా జులై 4న అలాంటి సంఘటన మరొకటి చోటు చేసుకుంది. 16 రోజుల్లో ఇది 10 వ సంఘటన. జిల్లాలో ఈ చిన్నపాటి వంతెనలు కూలిపోవడానికి కారణాలేమిటో తెలుసుకోడానికి ఉన్నత స్థాయిదర్యాప్తునకు ఆదేశించడమైందని జిల్లా మెజిస్ట్రేట్ అమన్ సమీర్ వెల్లడించారు. ఇప్పుడు కూలిన వంతెనను 15 ఏళ్ల క్రితం నిర్మించారని, ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. తాజాగా వంతెన కూలడానికి ఇటీవల పూడిక తొలగించడమే కారణంగా తెలుస్తోందని చెప్పారు. బనెయపూర్ బ్లాక్‌లో గండకి నదిపై ఈ వంతెనను నిర్మించారు. పొరుగున ఉన్న సివాన్ జిల్లాతో సరన్ జిల్లా గ్రామాలకు అనుసంధానంగా ఈ వంతెన ఉంటోంది.బుధవారం సరన్ జిల్లాలో జనతాబజార్ ఏరియాలో ఒకటి, లహ్లాద్‌పూర్ ఏరియాలో ఇంకొకటి మొత్తం రెండు వంతెనలు కుప్పకూలాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వానలు కురియడమే ఈ వంతెనలు కూలిపోడానికి దారి తీసిందని స్థానికులు చెబుతున్నారు. మొత్తం మీద గత 16 రోజుల్లో సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో 10 వంతెనలు కూలాయి. వంతెనలు కూలడంపై బీహార్ డిప్యూటీ సిఎం సమ్రాట్ చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బుధవారం ఈ పరిస్థితిపై సమీక్ష చేశారని, రాష్ట్రంలో ఉన్న మొత్తం పాతవంతెనలపై సర్వే నిర్వహించి తక్షణం మరమ్మతులు జరపాల్సిన వంతెనలేవో గుర్తించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారని చెప్పారు.రోడ్డు నిర్మాణ శాఖ ఇప్పటికే ఈ వంతెన నిర్వహణ విధానాన్ని సిద్ధం చేసిందని, గ్రామీణ పనుల శాఖ తక్షణమే తన ప్రణాళికను రూపొందించాలని ఆయన చెప్పారు. ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్ ఈ వంతెనలు కూలడంపై స్పందించారు.

## జులై 8న రష్యాకు ప్రధాని మోడీ పయనం

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8, 9 తేదీలలో రష్యాను సందర్శించనున్నారు. 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో ఆయన పాల్గొని ఉభయ దేశాల మధ్య కొనసాగుతున్న బహుముఖ సంబంధాలను సమీక్షించనున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ(ఎంఇఎ) గురువారం ప్రకటించింది. రష్యా పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోడీ ఆస్ట్రియాకు పయనమవుతారని ఎంఇఎ తెలిపింది. గడచిన 41 సంవత్సరాలలో భారత ప్రధాని ఆస్ట్రియాను సందర్శించడం ఇదే మొదటిసారి. గత ఐదేళ్లలో రష్యాను సందర్శించడం మోడీకి ఇదే మొదటిసారి. 2019లో ఆయన చివరిసారి రష్యాను సందర్శించారు. రష్యాలోని వ్లాదివోస్తోక్ నగరంలో జరిగిన ఆర్థిక సదస్సులో ఆయన పాల్గొన్నారు. రష్యా, భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై రెండు దేశాల అగ్నేతలు చర్చలు జరిపే ప్రధాన వేదికగా వార్షిక సదస్సును పరిగణిస్తారు. ఇప్పటి వరకు 21సార్లు వార్షిక సదస్సులు భారత్, రష్యాలో ఒవ దేశం తరువాత మరో దేశంలో జరుగుతున్నాయి.


# ఎస్‌సి డిగ్రీ గురుకుల కళాశాల
# ప్రిన్సిపాల్ శైలజను సస్పెండ్ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



సూర్యాపేట జిల్లా బాలేంలలోని అరవిందాక్ష కాలేజీలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ విద్యార్థులకు మెనూ పాటించకపోవడం వల్ల నాణ్యమైన భోజనం అందించాలని అడిగిన విద్యార్థినిలను టార్గెట్ చేసుకోని వేధింపులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని విద్యార్థులు చేస్తున్నటువంటి ధర్నాకు పిడిఎస్‌యు విద్యార్థి సంగం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ మాట్లాడు తూ విద్యార్థులు సరైన వసతులు లేవని ప్రిన్సిపాల్‌ని అడిగితే మీకు టీసీలు ఇచ్చి ఇంటికి పంపిస్తా అని బేధింపులకు గురిచేస్తుంది.త`క్షణమే ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఆర్‌సీఓ అరుణ కుమారి జిల్లాలోని గురుకుల కళాశాల, పాఠశాలల ప్రిన్సిపాల్‌తో కుమ్మక్కై విద్యార్థులు చనిపోతున్న, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రిన్సిపాల్ లకు కొమ్ముగాస్తున్నది. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రిన్సిపాల్ శైలజని సస్పెండ్ చేసి ఆర్‌సీఓ అరుణ కుమారిపై చర్యలు తీసుకొవాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేసిన విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదు అని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కానీ విద్యార్థుల సమస్యలు మారడం లేదు. సరేనా సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణం మౌతుంది తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాలల కు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున, పిడిఎస్‌యు నాయకులు మందడి శ్రీధర్, బోల్క పవన్ పాల్గొన్నారు.

## దండోరా మహొత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఎంఆర్పిఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ను ఈ నెల7న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరగబోవు దండోరా మహొత్సవానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జానయ్య, వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా కార్యదర్శి పోతరాజు వెంకన్న, జిల్లా యువజన నాయకులు నాగరాజు, మల్లన్న, మహిళా నాయకురాలు, రమణ, సుజాత, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వంగాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడిగా కేశవరావు



హైదరాబాద్ : మాజీ ఎంపీ కేశవరావుకు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడిగా క్యాబినెట్ ర్యాంక్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కేశవరావు రాజీనామా విషయంలో కాంగ్రెస్ పార్టీ అంతా కలిసి నిర్ణయం తీసుకున్నట్లు సిఎం చెప్పారు. ఢిల్లీ పర్యటలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్ర హొంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సిఎం ఢిల్లీలోని కేకే నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి కేశవరావు స్వాగతం పలికి ఇంట్లోకి ఆహ్వానించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి ఏది మంచో కేకే నిర్ణయం తీసుకుంటారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. ఆయన సలహా మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒక పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లు పక్కా ఉంటుందని, రెండోసారి కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. మూసీ అభివృద్ధి, రీజనల్ రింగు రోడ్డుపై దృష్టి పెట్టామని, ఎటువంటి గందరగోళం లేకుండా 11 వేలకుపైగా టీచర్ల బదిలీలు చేశామని అన్నారు.

### కాంగ్రెస్ నా సొంత ఇల్లు : కేకే

కాంగ్రెస్ తన సొంత ఇల్లు అని, తాను ఆ పార్టీ మనిషిని అని ఈ సందర్భంగా కేకే పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీలతోనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో పాలన ఇప్పుడు ప్రజస్వామ్యబద్దంగా ఉందని వ్యాఖ్యానించారు. ఆరు నెలల్లో ఎవరినీ అంచనా వేయలేమని, ఆరు నెలల్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని చూశామని తెలిపారు. ఫ్యామిలీ పబ్లిసిటీ అనేది గత ప్రభుత్వంలో ఉన్న వారు చేశారని విమర్శించారు. నైతిక విలువలతో తాను రాజీనామా చేశానని, ఇదే విషయాన్ని రాజీనామా సమయంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ఖు కూడా చెప్పాను అని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ నివాసంలో గురువారం నాడు జడ్పీటీసీ దుపటి అంజలి రవీందర్, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుందటంతో బిఆర్ఎస్ అధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘు నందన రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నరోత్తం రెడ్డి, బర్ల వెంకన్న, యాకుబ్ నాయక్, కందుకూరి బాబు, మండల నాయకులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066